# సుపరిపాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు
- బీఆర్ఎస్‌కు పెరుగుతున్న మద్దతు
- బీఆర్ఎస్‌లో కొనసాతున్నచేరికలు



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కౌన్సిల్ మెంబర్ పి.గోపాల్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 17 : రాష్ట్రంలో సుపరిపాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ నేతలు బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ కౌన్సిల్ మెంబర్ పి.గోపాల్ నాయక్ బీజేపీకి రాజీనామ చేసి ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందడంతో పాటు రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సాధించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కాని సంక్షేమ పథకాలెన్నో రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్థులు కావాలన్న సంకల్పంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్ తదితరులున్నారు.

**అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించండి**

కేపీహెచ్‌బీ కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కరించి ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానని.. ఈ అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ కాలనీలో పురాతన కాలంనాటి తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థలను ఆధునీకరించానని.. ఖాళీ స్థలాలను పార్కులుగా, క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించానని తెలిపారు. కాగా.. పదేండ్ల కాలంలో ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులకు కృతజ్ఞతగా కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అభివృద్ధిని కొనసాగించేందుకు మద్దతిచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, పవన్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, నర్సింహ, టి.సాంబయ్య, వీరబ్రహ్మాచారి, కొండారెడ్డి, వి.సాంబయ్య, శ్రీకాంత్‌రెడ్డి, విజయ్‌కుమార్, హేమసుందర్, నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, బుచ్చిరెడ్డి, రవీందర్‌రెడ్డి, బాపురెడ్డి తదితరులున్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతు తెలిపిన కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

# మాధవరం హ్యాట్రిక్ విజయం ఖాయం



కూకట్‌పల్లిలో కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ



కోమటిబస్తీలో ఓ దుకాణంలో కారుగుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని కోరుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

అల్లాపూర్,నవంబర్17: కూకట్‌పల్లి లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ విజయం సాదించడం ఖాయమని ఖాయమని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం దీమావ్యక్తం చేశారు. శక్రవారం డివిజన్ పరిధిలోని శ్రీవివేకానందనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి వెళ్లి మ్యానిఫ్టోను అందజేసి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**● కారు గుర్తుకే ఓటెయ్యండి**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 17 : కూకట్‌పల్లి బిడ్డ మాధవరం కృష్ణారావు గెలుపు కోసం కారు గుర్తుకే ఓటెయ్యాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం కూకట్‌పల్లి డివిజన్‌లోని రామయ్యనగర్, గాయత్రీనగర్‌లలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, మహిళలు ఉన్నారు.

**● బీఆర్ఎస్ గెలుపు పక్కా..**


మూసాపేట: కూకట్‌పల్లి గడ్డపై బీఆర్ఎస్ జెండా జయకేతనం ఎగురవేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపును ఎవరూ ఆపలేరని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మూసాపేట జామా మసీద్, జనతానగర్ మసీద్ ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, శ్రీనివాస్, వేణు, చున్నూపాషా, దస్తగిరి, రాము, మనోజ్, నిఖిల్, జైరాజ్, అరుణ్, వెంకటస్వామి, సలీం, అర్జున్, వినోద్, నవాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం**

బాలానగర్ : కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని కోమటిబస్తీలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం



మూసాపేట జమ మసీద్ వద్ద కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతున్న తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు

## ప్రకృతిని కాపాడుకుందాం



వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నరేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, కృష్ణగౌడ్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 17 : ప్రకృతిలో జీవించే హక్కు ప్రతి జీవికుందని, మానవులు ప్రకృతిని నాశనం చేయొద్దని, ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉన్నత పాఠశాలలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్, తెలంగాణ సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, సాఘీంక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మేడ్చల్ జిల్లా బాధ్యులు మధన్‌రెడ్డి, శేఖర్, గాయత్రి, రాణి, శిరీషాలు హాజరుకాగా..న్యాయనిర్ణేతలుగా కృష్ణగౌడ్ వ్యవహరించారు. కూకట్‌పల్లి విద్యార్థిని బింధుశ్రీ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## బెటాలియన్‌లో 'మిత్ర షేర్ అండ్ షైన్'

కొండాపూర్, నవంబర్ 17 : కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో 'మిత్ర షేర్ అండ్ షైన్' కార్యక్రమాన్ని బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ కుటుంబ, వ్యక్తిత్వం, కృతజ్ఞతా భావం, ఆర్థికంగా ఎదగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసేలా శిక్షణను అందించేలా అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్స్ దేవిదాసు రాథోడ్, ఎం రహమాన్, వీ నరసింహస్వామి, డీ సత్యనారాయణ, డీ నారాయణదాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి ప్రత్యేక పూజలు

కొండాపూర్, నవంబర్ 17 : నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చందానగర్‌లోని మహాశక్తి లలితా పోచమ్మ ఆలయంలో భక్తులు భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో తెల్లవారు జామున నుంచే మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొనడంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రేపు బ్రాహ్మణ కార్తిక వన సమారాధన

మియాపూర్, నవంబర్ 17: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్, జోన్ జనరల్ సెక్రటరీ ఇప్పగుంట శ్రీనివాస రమేశ్ శుక్రవారం తెలిపారు. మియాపూర్‌లోని జనప్రియానగర్ 1 కమ్యూనిటీహాల్ గ్రౌండ్‌లో ఈ సమారాధనను ఆదివారం ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 4 వరకు నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, మంటపారాధన, అభిషేకాలు, ఉదయం 9నుంచి 11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, గోపూజ , సామూహిక లలిత, విష్ణు సహస్ర నామ పారాయణ కార్యక్రమాలుంటాయని, వెస్ట్‌జోన్ పరిధిలోని బ్రాహ్మణులు అధిక సంఖ్యలో సమారాధనకు హాజరు కావాలని వారు కోరారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావత్ ప్రజానీకానికి తెలియజేయటం ఏమనగా మా క్లయింట్లు అయిన 1. శ్రీమతి నెల్లూట్ల శ్రీ విద్య, భర్త: నెల్లూట్ల శరత్ కుమార్, నివాసం: H.No. 8-7-105/56, Plot No.56, బాలాజీ ఎన్‌క్లేవ్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ - 500011. 2) శ్రీమతి పల్లి రజిని, భర్త: పల్లి ఆనంద్ కుమార్, నివాసం: H.No.1-6-221/2, కండోజి బజార్, సికింద్రాబాద్ - 500003 గార్ల సూచనల మేరకు ఈ ప్రకటన ఏమనగా వారిరువురు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మునిసిపాలిటీ, ఓల్డ్ బోయిన్‌పల్లి పరిధిలోని గంగపుత్ర సంఘం సమీపములోనున్న సర్వే నెం. 87 (Part) ప్లాట్ నెం. 70 & 71, H.No. 5-62/17, విస్తీర్ణము: 400 చదరపు గజాలు (334.45 చదరపు మీటర్లు)లో గల నివాస గృహాన్ని ప్రస్తుత యజమానులు అయిన శ్రీ నాగం సాయిబాబా, తండ్రి కీ॥శే॥ నాగం గజేంద్రరావు గారిచే కొనుగోలు చేయదలచారు.

కావున అట్టి భూమిపైన హక్కు, దావా లేదా అభ్యంతరములు ఉన్నవారు ఈ క్రింద యున్న చిరునామాకు ఈ ప్రకటన ప్రచురితమైన 07 (ఏడు) రోజులలోగా దస్తావేజులు మరియు ఆధారాలతో సంప్రదించగలరు. ఈ గడువు దాటిన పక్షాన ఎటువంటి అభ్యంతరములు పరిగణలోనికి తీసుకోబడవు. కావున గమనించగలరు.

తేది: 11-11-2023

సం/- M/s వెన్నంరాజ్ వెంకటేశ్వర్‌రావు, వెన్నంరాజ్ విజయ్‌కుమార్, వెన్నంరాజ్ ప్రణయ్‌కుమార్, న్యాయవాదులు

ఆఫీసు: "వెన్నంరాజ్ అసోసియేట్స్" # 110 & 111, ఫస్ట్ ఫ్లోర్, జేడ్ ఆర్కేడ్, ఎం.జి.రోడ్డు, ప్యారడైస్ సర్కిల్, సికింద్రాబాద్ - 500003, ఫోన్ నెం: 9959888888.